ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల హవా..

పెద్దపల్లి కమాన్, ఏప్రిల్ 24 : రాష్ట్ర విద్యా శాఖ బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియెట్ ఫలితాల్లో పెద్దపల్లి జిల్లా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఫస్టియర్‌లో మొత్తం 5212 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 2464 మంది ఉత్తీర్ణులయ్యారు. 46.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో మొత్తం 5,891 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 3,216 మంది పాసయ్యారు. 59.32 శాతం ఉత్తీర్ణత సాధించారు. కమాన్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సెకండియర్ బైపీసీ విద్యార్థిని ఆర్ శ్రీనిధి (985) మార్కులు సాధిం చింది. జిల్లాలో రెండో స్థానంలో నిలిచిన ట్లు నోడల్ అధికారి కల్పన తెలిపారు. ఫస్టియర్ వొకేషనల్ సీజీఏ కోర్సులో గోదావరిఖని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని మునాజ (493/500) మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. పెద్దపల్లిలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలి ల జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్ వై సుజాత తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారి డీ కల్పన, పెద్దపల్లి బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పీ సుదర్శన్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

ధర్మారం : మార్కులు సాధించిన విద్యార్థినులతో మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ దీన

నంది మేడారం టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ విద్యార్థినికి స్టేట్ 8వ ర్యాంక్

ధర్మారం,ఏప్రిల్24: ఇంటర్ ఫలితాలలో నంది మేడారం తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల విద్యాలయానికి చెందిన ఎంపీ సీ సెకండియర్ విద్యార్థిని కొమ్మ హారిక (989) మార్కులతో స్టేట్‌లో 8వ ర్యాంక్ సాధించింది. నంది మేడారం టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ కళాశాల (బాలికలు) ఫస్టియర్‌లో 76.6శాతం, సెకండియర్‌లో 90.78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శైలజ తెలిపారు. మల్లాపూర్‌లోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (బాలికల)కళాశాల ఫస్టి యర్‌లో 79 శాతం,సెకండియర్‌లో 84 శాతం ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ సీహెచ్ గిరిజ తెలిపారు. నంది మేడారం బాలుర గురుకుల కళాశాల సెకండియర్‌లో (94శాతం), ఫస్టియర్‌లో 65 శాతం సాధించినట్లు ప్రిన్సిపాల్ మాధవి లత తెలిపారు. ధర్మారం మోడల్ కళాశాల ఇంటర్ ఫస్టియర్‌లో 53శాతం,సెకండియర్‌లో 66 శాతం ఫలితాలు వచ్చినట్లు ప్రిన్సిపాల్ మన్నె దీన తెలిపారు. ధర్మారం జూనియర్ కళాశాల ఫస్టియర్‌లో 22 శాతం, సెకండియర్‌లో 46 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ అనంత రామకృష్ణ తెలిపారు.


తీగల రవళి - రిదా హర్‌మిన్

కొమ్మ హారిక ఆర్ శ్రీనిధి

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, ఏప్రిల్ 24 : ఇంటర్ వార్షిక ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు. తేలుకుంట కేజీబీవీ ఫస్టియర్‌లో 63శాతం, సెకండియర్‌లో 84 శాతం ఉత్తీర్ణత సాధిం చా రు. జూలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల సెకండిర్‌లో 52 శాతం, ఫస్టియర్‌లో 53.3 శాతం ఉత్తీర్ణత సాధించారు. పెద్దాపూర్ ఆదర్శ పాఠశాల ఫస్టియర్‌లో 38.3 శాతం, రెండో సంవత్సరంలో 46 శాతం ఉత్తీర్ణత సాధిం చా రు. సాధించారు. ఆయా కళాశాలల ప్రిన్సి పాళ్లు సుధాకర్, వరుణ్‌జ్యోతి, పద్మశ్రీ, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ఓదెల, ఏప్రిల్ 24: ఓదెల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ దాసరి కల్పన తెలిపారు. సెకండియర్‌లో 70శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. మోడల్ స్కూల్‌లో ద్వితీయ సంవత్సరం 79మందికి గాను 72మంది పాసయినట్లు ప్రిన్సిపాల్ జావేద్ తెలిపారు.

మంథని విద్యార్థుల ప్రతిభ..

మంథని, ఏప్రిల్ 24: మంథనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, గురుకుల కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరంలో 73 శాతం, ద్వితీయ సంవత్సరంలో 95 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ ఆస్మాజాబీన్ తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల ప్రథమ సంవత్సంలో 55 శాతం, ద్వితీయ సంవత్సరంలో 86 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ కవిత తెలిపారు. అత్యుత్తుమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు అభినందించారు.

'ట్రినిటీ' విద్యార్థుల ప్రభంజనం

పెద్దపల్లి కమాన్, ఏప్రిల్ 24 : ఇంటర్మీడియేట్ ఫలితాల్లో పెద్దపల్లి ట్రినిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించి, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి వెల్లడించారు. ఫస్టియర్ ఎంపీసీలో తీగల రవళి (468/470), శ్రీరాముల మేఘన (467/470), ఓరుగంటి సిరిచందన (467/470), ఇరామ్‌నాజ్ (467/470), కారెంగల సాయి సంహిత (466/470), వేముల వర్ష (465/470), బైపీసీలో రోషిణి జయంతి (436/440), పోతని కీర్తన (432/440), కె. శ్రీలక్ష్మి మాన్య (430/440), సీఈసీలో మహిమ రమావత్ (476/500), సెకండియర్ బైపీసీలో రిదా హర్‌మిన్ (990/1000), ఎంపీసీలో ఖన్సా ఉమేమా (988/1000), దాడి నిఖిత (987/1000), వేముల అశ్విత (986/1000), సీఈసీలో కొయ్యడ వర్షిణి (959/1000) సాధించినట్లు ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు . ప్రతిభ చూపి స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి పుష్పగుచ్ఛాలు అందించి, అభినందించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ ఎం. ఓదెలు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, Sri Balmuri Mahender Rao, S/o Raghupathi Rao, Age 65 years, Occ: Business, H.No. 6-2-413/3/E, Raghupatho Rao Nagar, Godavarikhani (M) Ramagundam (D) Peddapalli,

Schedule-A

All that part and parcel of plot in Sy. No. 801, 803/A,B,C, 804/B,C,D,E,F,G,H, 805, 806/A,C,E, in site "A" Plot No. 20 in Layout Permission No. 29/05/w.c.No. 635/05/w an extent of 287.22 sq.yards eq.to 240.15 sq.Meters Near House No. 6-2-413/3/C/10/1, Boundarie's by లో కల ఈ హద్దులు.

తూర్పు : 40" wide Road పడమర : Plot No.1
ఉత్తరం : Land of others దక్షిణం : Plot No.19

Schedule-B

All that part and parcel of plot in S/o. No. 801, 803/A,B,C, 804/B,C,D,E,F,G,H, 805, 806/A,C,E, in site "A" Plot No. 2 in Layout Permission No. 29/05/w.c.No. 635/05/w an extent of 201.66 sq.yards eq.to 168.61 sq.Meters Near House No. 6-2-413/3/C/10/1, Boundarie's by లో కల ఈ హద్దులు.

తూర్పు : Plot No.19 పడమర : 40" wide Road
ఉత్తరం : Plot No.1 దక్షిణం : Plot No.3

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ గోదావరిఖని వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (5) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1.వానిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, Smt. Balmuri Shreya, W/o Balmuri Purnachander Rao, D/o. Kondal Rao, Age 34 years, Occ: Business, H.No. 6-2-413/3/E, Raghupathi Rao Nagar, Uday nagar, Godavarikhani (M) Ramagundam (D) Peddapalli,

Schedule-A

All that part and parcel of plot in S.y. No. 801, 803/A,B,C, 804/B,C,D,E,F,G,H, 805, 806/A,C,E, in site "A" Plot No. 29 in Layout Permission No. 29/05/w.c.No. 635/05/w an extent of 201.66 sq.yards eq to 168.61 Sq.Meters, Near House No. 6-2-413/3/C/10/1, Boundarie's by లో కల ఈ హద్దులు.

తూర్పు : Plot No.34 పడమర : 40" wide Road
ఉత్తరం : Plot No.28 దక్షిణం : Plot No.30

Schedule-B

All that part and parcel of plot in Sy. No. 801, 803/A,B,C, 804/B,C,D,E,F,G,H, 805, 806/A,C,E, in site "A" Plot No. 57 in Layout Permission No. 29/05/w.c.No. 635/05/w an extent of 204.72 sq.yards eq.to 171.17 sq.Meters Near House No. 6-2-413/3/C/10/1, Boundarie's by లో కల ఈ హద్దులు.

తూర్పు : Plot No.79 పడమర : 40" wide Road
ఉత్తరం : 40" wide Road దక్షిణం : Plot No.58

Schedule-C

All that part and parcel of plot in Sy. No. 801, 803/A,B,C, 804/B,C,D,E,F,G,H, 805, 806/A,C,E, in site "A" Plot No. 47 in Layout Permission No. 29/05/w.c.No. 635/05/w an extent of 246.66 sq.yards eq.to 206.23 sq.Meters Near House No. 6-2-413/3/C/10/1, Boundarie's by లో కల ఈ హద్దులు.

తూర్పు : Plot No.48 పడమర : Plot No.46
ఉత్తరం : 40" wide Road దక్షిణం : Plot No.52

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ గోదావరిఖని వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (5) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1.వానిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అప్పు తిరిగివ్వడంలేదని...

- మనస్తాపంతో బట్టలవ్యాపారి బలవన్మరణం

ధర్మారం,ఏప్రిల్ 24: అప్పు తీసుకున్న వ్యక్తులు తిరిగివ్వడంలేదనే మనస్తాపంతో ఓ బట్టల వ్యాపారి బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నందిమేడారం గ్రామానికి చెందిన లశెట్టి శంకరయ్య (53) అదే గ్రామానికి చెందిన దేవి భూమయ్యకు 2019లో రూ. 2లక్షల అప్పు ఇచ్చాడు. భూమయ్య తన భూమిని శంకరయ్యకు కౌలుకు ఇచ్చాడు. అయితే ఏడాది తర్వాత శంకరయ్యకు తెలువకుండా మరోవ్యక్తికి కౌలుకు ఇచ్చాడు. దీంతో శంకరయ్య తాను అప్పుగా ఇచ్చిన నగదును తిరిగివ్వాలని కోరాడు. ఆయన సతాయిస్తుండడంతో గ్రామంలోని పెద్ద మనషులను ఆశ్రయించాడు. వారు కూడా భూమయ్యకే వత్తాసు పలికారు. అప్పు తిరిగివ్వడని..ఏం చేసుకుంటావో చేసుకపో అని బెదిరించారు. భూమయ్యతో పాటు గ్రామానికి చెందిన మరో 14 మంది సైతం ఇచ్చిన అప్పు తిరిగివ్వకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన శంకరయ్య జీవితంపై విరక్తి చెంది తనను వేధించిన ఐదుగురి పెద్ద మనుషుల పేర్లతో సూసైడ్ నోట్ రాసి మంగళవారం రాత్రి ఆ గ్రామ శివారులోని ఒకరి మామిడి తోటలో ఉరేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం ఉదయం మామిడి తోటకు వెళ్లి వివరాలు సేకరించారు. శంకరయ్య వద్ద దొరికిన సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. శంకరయ్య భార్య విజయ ఫిర్యాదు మేరకు గడ్డం రాజిరెడ్డి, గడ్డం శ్యాం సుందర్ రెడ్డి, దేవి కొమురేశ్, సందినేని సవన్, సామంతుల నర్సిం గంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

మధ్యవర్తిత్వమే శాపమై..

- అవమానభారంతో ఒకరి ఆత్మహత్య
- గోదావరిఖనిలో విషాద ఘటన

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 24: సింగరేణి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఓ వ్యక్తి నిరుద్యోగి నుంచి రూ. 3లక్షలు తీసుకొని మోసం చేశాడు. అయితే మధ్యవర్తిగా ఉన్న వ్యక్తిపై సదరు నిరుద్యోగి డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో అతడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోదావరిఖని సీతానగర్‌కు మేకల యుగేంధర్ సింగరేణి ఉద్యోగం ఇప్పిస్తానని అదేకాలనీకి చెందిన పుట్టసతీశ్ రూ. 3 లక్షలు తీసుకున్నాడు. మధ్యవర్తిగా అదే ప్రాంతానికి చెందిన చందాప్రసాద్(44) ఉన్నాడు. యుగేంధర్, సతీశ్‌కు ఉద్యోగం పెట్టించలేదు. దీంతో సతీశ్ డబ్బుల కోసం మధ్యవర్తిగా ఉన్నా చందాప్రసాద్‌పై ఒత్తిడి తెచ్చారు. సోమవారం రాత్రి 9.30 గంటల కు సతీశ్ తన భార్య మౌనిక, తల్లి పూలమ్మ చందాప్రసాద్ ఇంటికి వచ్చి డబ్బులు ఇవ్వాలని తిట్టి శాపనార్థాలు పెట్టారు. తీవ్ర మనోవేదనకు గురైన చందాప్రసాద్ మంగళవారం రాత్రి ఇంటి పైకప్పుకు తాడుతో ఉరేసుకున్నాడు. మృతుడి భార్య శ్రీలత ఫిర్యాదు మేరకు పుట్టసతీశ్, పుట్టమౌనిక, పుట్టకనకయ్య, పుట్టపులమ్మ, మేకల యుగేంధర్, మట్ట యుగేంధర్‌రెడ్డి, జింగి రవికుమార్‌లపై కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నామని ఖని వన్‌టౌన్ ఎస్ఐ టీ శ్రీనివాస్ తెలిపారు.

ఇసుక డంప్ స్వాధీనం

ముత్తారం, ఏప్రిల్ 24: మండలంలోని ఖమ్మంపల్లిలో 60 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంప్‌ను టాస్క్‌ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మంపల్లి శివారులో ఇసుక డంపులు ఉన్నాయనే సమాచారం మేర కు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ రవిప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను స్వాధీనం చేసుకొని ముత్తారం పోలీసు, రెవెన్యూ అధికారులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రేపు వాహనాల వేలం

మంథని, ఏప్రిల్ 24: మంథని ఎక్సైజ్ స్టేషన్‌లో పట్టుబడ్డ వాహనాలను శుక్రవారం వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ రాకేశ్ కుమార్ బుధవారం తెలిపారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

కాంగ్రెస్ అంటేనే మోసకారి పార్టీ

- నమ్మితే గోసపడుతరు.. జాగ్రత్త
- మీ బిడ్డగా నన్ను ఆదరించండి
- పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

మాట్లాడతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

యైటింక్లయిన్ కాలనీ, ఏప్రిల్ 24: 'కాంగ్రెస్ అంటేనే మోసకారి పార్టీ.ఎన్నికల ముందు ఎన్నో మాటలు చెప్పింది. అనేక వాగ్దానాలు చేసింది. కార్మికులు ఆశపడి ఓటేసి గెలిపించారు. వాళ్లు ఆశపడడంలో తప్పులేదు. ప్రజలను వంచించడం తప్పు. 100 రోజులైపోయింది..? హామీలు ఏమయ్యాయో..? ఇంకెప్పుడు అమలు చేస్తరో చెప్పాలి' అని బీఆర్ఎస్ పెద్దపల్లి లోక్‌సభ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి పెద్దపల్లి జిల్లా యైటింక్లయిన్‌కాలనీలోని ఓ గార్డెన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పి మాట తప్పారని మండిపడ్డారు. ఐదు నెలలు గడిచినా ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా, ప్రజలను కష్టాల ఊబిలోకి దించారని మండిపడ్డారు. రైతులు సరైన నీరు లేక పంట పొలాలు ఎండిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని గుర్తు చేశారు. మళ్లీ నమ్మి ఓటేస్తే గోసపడుతారని, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మీ బిడ్డగా తనను ఆదరించి గెలిపిస్తే మీ వెన్నంటే ఉంటానని భరోసా ఇచ్చారు. ఇక్కడ పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం అధ్యక్షత వహించగా, కార్పొరేటర్ కిషన్ రెడ్డి, తాళ్ల అమృత రాజయ్య, భార్య అంజలీ దేవి, కొండ్ర స్టాలిన్ గౌడ్, మురళీధర్ రావు, గుడెల్లి రాంచందర్, కుమార్ నాయక్, పులి రాకేశ్, ముద్దసాని సంధ్యారెడ్డి, కుమార్ యాదవ్, సంపత్ తదితరులు ఉన్నారు.

సింగరేణిని కాపాడుకుందాం

- కొదమ సింహాలై కదలిరండి
- టీబీజీకేఎస్ నేత మిర్యాలరాజిరెడ్డి పిలుపు

మాట్లాడుతున్న టీబీజీకేఎస్ నేత మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని,ఏప్రిల్ 24: కన్నతల్లి లాంటి సింగరేణిని కాపాడుకోవడానికి కార్మిక వర్గం కొదమ సింహాలై కదలిరావాలని టీబీజీకేఎస్ రాష్ట్ర సీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. గోదావరిఖనిలో కొప్పుల లక్ష్మీరాజం సభా ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన టీబీజీకేఎస్ రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కొత్త బొగ్గు బ్లాకులను వేలం ప్రక్రియ ద్వారా కాకుండా బొగ్గు ఉత్పత్తిలో 134 యేళ్ల అనుభవం కలిగిన సింగరేణి సంస్థ నిర్వహణలోనే బొగ్గు తవ్వకాలు జరిపేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పని చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ వినియోగించే యంత్ర సామగ్రి, పనిముట్లు తయారు చేసి పరిశ్రమలను నెలకొల్పేలా కోల్‌బెల్ట్ ఏరియా యువతను సింగరేణి సంస్థ ప్రోత్సహించాలని కోరారు. కార్మికుల సంక్షేమం దృష్ట్యా సింగరేణి ఆధ్వర్యంలో కార్పొరేట్ హాస్పిటల్ ప్రారంభించాలని, నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా ఓసీపీలలో పని వేళలు మార్చాలన్నారు. రాష్ట్ర ప్రతినిధుల సభలో 14 అంశాలపై తీర్మానాలు ప్రవేశపెట్టారు. తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. అంతకుముందు జెండాను స్టీరింగ్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి ఎగురవేశారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన 13 మంది కార్మిక నాయకులకు నివాళులర్పించారు. ఉద్యమకారుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన స్తూపం వద్ద యూనియన్ నాయకులు కార్మికులు పూలు చల్లి నివాళులర్పించారు. సమావేశంలో కళాకారులు బల్లి సురేందర్, మల్లేశ్ ఆధ్వర్యంలో ఉద్యమ గీతాలను ఆలపించి ఉత్తేజపరిచారు. నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామ్మూర్తి, పర్లపల్లి రవి, శ్రీనివాస రావు, మేడిపల్లి సంపత్, లక్ష్మణ్, వడ్డెపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, సమ్మయ్య, వీరభద్రం, తుమ్మ శ్రీనివాస రావు, నాగెల్లి వెంకటేశ్, బడికల సంపత్, జాహిద్ పాషా, కాపు కృష్ణ, మంగీలాల్, వెంకటేశ్, సురేందర్ రెడ్డి, సాంబయ్య, ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్, రవీందర్, బండి రమేశ్, సతీశ్, సత్తయ్య, చల్ల రవీందర్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, అవినాష్, అన్వేష్ రెడ్డి, తుంగల రమేశ్, శేషగిరి తదితరులున్నారు.

సుల్తానాబాద్ గురుకుల స్కూల్ ప్రిన్సిపాల్ సస్పెన్షన్

పెద్దపల్లి, ఏప్రిల్ 24: సుల్తానాబాద్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ నెల 18న అల్పాహారం వికటించి 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై విచారణ జరిపి ఇచ్చిన నివేదిక మేరకు నిర్లక్ష్యం చేసిన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సత్య ప్రసాద్‌రాజ్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కేర్ టేకర్, అసిస్టెంట్ కేర్ టేకర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. సస్పెన్షన్‌కు గురైన ప్రిన్సిపాల్ అధికారుల అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్లవద్దని సూచించారు. సుల్తానాబాద్ సాంఘిక సంక్షేమ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్ రామస్వామికి ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

అక్రమ రియల్ వెంచర్‌లపై అధికారుల కొరడా

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్24: రాఘవాపూర్ శివారులో నిబంధనలకు విరుద్ధంగా వెలిసిన అక్రమ రియల్ వెంచర్లపై అధికారులు కొరడా ఝుళిపించారు. ఈ మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో అనుమతులు లేకుండా వెలిసిన రియల్ వెంచర్‌లలో హద్దురాళ్లను తొలగించి వెంటనే ప్రభుత్వ అనుమతులు పొందాలని లేని పక్షంలో ప్లాట్లు అమ్మకాలు జరుపడానికి వీలు లేదని, కొనుగోలు చేసిన వినయోగదారులకు ఇంటి అనుమతులు ఇవ్వబోమని హెచ్చరికలు జారీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీధర్, బిల్ కలెక్టర్ హైమదీ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

రూ. 7,95,960 నగదు స్వాధీనం

జ్యోతినగర్, ఏప్రిల్ 24: ఎన్టీపీసీ ఇందిరమ్మ కాలనీకి చెందిన కల్లెపల్లి ఓదెలు వద్ద పెద్దమొత్తంలో రూ. 7,95,960 లభించింది.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎఫ్ఎస్‌టీ టీమ్ నగదును స్వాధీన పరుచుకుంది. ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్‌కిరణ్ స్థానిక మేడిపల్లి సెంటర్‌లో వాహనాల తనిఖీ చేపట్టారు. అదే సమయంలో వచ్చిన ఓదెలు హ్యాండ్ బ్యాగ్‌లో పెద్ద మొత్తంలో నగదు లభించడంతో ఎస్ఐ పట్టుకొని ఎఫ్ఎస్‌టీ టీమ్‌కి సమాచారం ఇచ్చారు. వారు నగదును స్వాధీనం చేసుకున్నారు.

టోల్ ప్లాజా వద్ద రూ.1. 59 లక్షలు..

పాలకుర్తి, ఏప్రిల్24: బసంత్‌నగర్ టోల్‌ప్లాజా వద్ద బుధవారం రాత్రి ఎస్.ఐ స్వామి ఇద్దరు వ్యక్తుల వద్ద రూ.1,59,400 నగదు పట్టుకున్నారు. రాత్రి పెట్రో లింగ్ చేస్తున్న సమయంలో టోల్‌ప్లాజా వద్ద మంచి ర్యాల జిల్లా నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఇందురి నారాయణ వద్ద రూ.100000 పట్టుకు న్నాట్లు ఎస్.ఐ. స్వామి తెలిపారు. అదేవిదంగా మహబూబ్‌నగర్ జిల్లా మరిపేడమండలం అన్నేపురం గ్రామానికి చెందిన బానోతు శ్రీను ఏలాంటి అనుమతులు లేకుండా 59400 నిల్వ ఉన్న డబ్బులను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే ఓడెడ్ బ్రిడ్జి కూలింది

వివరాలు తెలుసుకుంటున్న సీఈ

ముత్తారం, ఏప్రిల్ 24: కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేయడం కారణంగానే పెద్దపల్లి-భూపాలపల్లి జిల్లాల సరిహద్దులోని ఓడెడ్ బ్రిడ్జి కూలిపోయిందని అధికారులు ప్రాథమికంగా అంచనావేశారు. బుధవారం ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజినీర్ మోహన్‌నాయక్ నేతృత్వంలోని అధికారుల బృందం కుప్పకూలిన వంతెన గార్డర్లను పరిశీలించారు. నిర్మాణ పూర్తయిన తర్వాత కాంట్రాక్టర్ పిల్లర్లపై గార్డర్లను ఏర్పాటు చేసే క్రమంలో వాటి కింద చెక్కలు పెట్టినట్లు గుర్తించారు. అయితే చెక్కలను నెల తర్వాత తొలగించి పూర్తిస్థాయిలో బిగించాల్సి ఉండగా అలాగే వదిలేశారని అధికారులు చెప్పారు. దీంతో చెక్కలు చెదలు పట్టి పిల్లర్లపై ఉన్న గార్డర్లు ఈదురు గాలులకు నేలకూలాయని తెలిపారు. అలాగే వంతెన నిర్మాణంలో 120 గార్డర్లకు గానూ 58 మాత్రమే ఏర్పాటు చేశారని, ఇందులోని మూడు పిల్లర్ల గార్డర్లు దెబ్బతిని కూలిపోయాయన్నారు. పూర్తిస్థాయిలో విచారణ అనంతరం సదరు కాంట్రాక్టర్ వద్ద నుంచి జరిగిన నష్టాన్ని వసూలు చేస్తామన్నారు. ఇక్కడ పనిచేసి బదిలీ అయిన అధికారులపై కూడా చర్యలు ఉంటాయని తెలిపారు. సాయి కన్స్ట్రక్షన్ వారు ఇప్పటివరకు చేసిన పనిలో 43 శాతం పనులు పూర్తి చేశారని పనులకు సంబంధించి రూ. 21 కోట్ల బిల్లులు చెల్లించామన్నారు. సకాలంలో పూర్తిచేయకపోవడంతో జనవరిలో టర్మినేట్ చేసి కంపెనీకి సంబంధించిన రూ. 1.6 కోట్ల డిపాజిట్ రికవరీ చేశామని తెలిపారు. ఇక్కడ ఎస్ఈ చందర్ సింగ్, ఈఈ రాములు, డీఈ జాఫ